జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

ఆది వారం

17.04.2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-53

పేజీలు - 4 వెల రూ. 5

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

aksharavelugudaily@gmail.com

8985893382

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## దేశంలో చెలరేగుతున్న హింసాఖాండ





### పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) నేత హత్య

### ఆ వెంటనే ఆర్ఎస్ఎస్ కార్యకర్త దారుణహత్య

**తిరువనంతపురం, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** కేరళలోని పాలక్కాడ్ టౌన్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త ఒకరిని ప్రత్యర్థులు శనివారం మధ్యాహ్నం దారుణంగా నరకిచంపారు. పాలక్కాడ్ టౌన్‌లో షాపు నడుపుతున్న శ్రీనివాసన్ (45)ను అక్కడకు చేరుకున్న దుండగులు దాడి చేశారు. మోటార్ బైక్‌పై అగంతకులు వచ్చారని, తీవ్రంగా గాయపడిన శ్రీనివాసన్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగానే కన్నుమూశాడని చెబుతున్నారు. పాలక్కాడుకు సమీపంలోని ఓ గ్రామంలో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) నేతను చంపిన 24 గంటలు కూడా తిరక్కుండానే తాజా ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం మసీదులో ప్రార్థనలు ముగించుకుని ఇంటికి వస్తుండగా పీఎఫ్ఐ నేత సుబైర్ (43)ను దుండగులు ఎలప్పుల్లి వద్ద నరికిచంపారు. కాగా, శ్రీనివాసన్‌పై దాడి, హత్య వెనుక సోషల్ డెమోక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఉందని బీజేపీ ఆరోపించింది.

## దేశంలో అల్లర్లు జరుగుతుంటే ప్రధాని మౌనమా

### ప్రతిపక్ష పార్టీల సంతకాలతో లేఖ విడుదల



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** దేశంలో ఈమధ్యకాలంలో నెలకొన్న పరిస్థితులపై, చోటు చేసుకుంటున్న వరుస ఉదంతాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మౌనంగా ఉండడంపై విపక్షాలు విమర్శలు ఎక్కుపెట్టాయి. శ్రీరామ నవమి సందర్భంగా చోటుచేసుకున్న మత ఘర్షణలను హైలైట్ చేస్తూ.. మొత్తం 13 ప్రతిపక్ష పార్టీలు శనివారం రోజున సంతకాల సేకరణ ద్వారా ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. తారతమ్యాలకు, రాగద్వేషాలకు తావులేకుండా దేశం మొత్తం శాంతి నెలకొనాలని ఆకాంక్షించిన ఆ పార్టీలు.. మత హింసకు కారణమైనవాళ్లను వదలకూడదని, కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశాయి. ఇదిలా ఉండగా.. ఈ ఘర్షణలపై ప్రధాని మోదీ మౌనంగా ఉండడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ మౌనంగా ఉండడం దిగ్భ్రాంతి కలిగించిందని ఆ సంయుక్త ప్రకటనలో ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. మతోన్మాదాన్ని ప్రచారం చేసే వాళ్ల మాటలను, వాళ్ల చర్యలను ఖండించడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారు. ఆయన మౌనం.. ఇటువంటి ప్రైవేట్ సాయుధ గుంపులను అధికారికంగా ప్రోత్సాహించినట్లే అవుతుందని, వాళ్లు సంఘంలో విలాసాల్ని అనుభవిస్తున్నారనడానికి ఒక స్పష్టమైన సాక్ష్యంగా నిలిచిందని ఆరోపించాయి. తినేతిండి, కట్టుకునే బట్ట, వాళ్ల వాళ్ల విశ్వాసాలు, పండుగలు, భాషకు..ఇలాంటి విషయాలను పాలక వ్యవస్థలోని వర్గాలు.. మన సమాజాన్ని ధ్రువీకరించడానికి ఉద్దేశపూర్వకంగా ఉపయోగిస్తున్నతీరుపై చింతిస్తున్నాం. దేశంలో విద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన సంఘటనలు పెరిగిపోతున్నాయి. అధికారమనే అండతో రెచ్చిపోతున్నారు. అలాంటి వాళ్లపై అర్థవంతమైన, బలమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆందోళన చెందుతున్నాం అని ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొంది. హిజాబ్, హిందీ భాష, తిండిపై ఆంక్షలు, మత ఘర్షణలు.. ఇలా ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా ఉన్న అంశాలపైనే ఈ పార్టీలు ప్రధాని మోదీని నిలదీసినట్లు అర్థమవుతోంది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌సీపీ, సీపీఐ(ఎం), డీఎంకే, ఆర్జేడీతో పాటు మరికొన్ని ఈ సంయుక్త ప్రకటనలో సంతకాలు చేశాయి. అయితే.. శివసేన, ఆమ్‌ఆద్మీ పార్టీ మాత్రం ఈ జాబితాలో లేకపోవడం గమనార్హం.

## నిప్పంటించుకుని తల్లీకొడుకు ఆత్మహత్య

### సిఐ తదితరులు కారణమంటూ సెల్ఫీ వీడియో

### ఘటనాస్థలి వద్ద విచారణ..దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**కామారెడ్డి, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** కామారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని న్యూమహారాజా లాడ్జిలో నిప్పంటించుకుని తల్లి, కొడుకులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతులను రామాయంపేటకు చెందిన గంగం పద్మ, సంతోష్‌లుగా గుర్తించారు. అయితే వేధింపుల వల్లే ఆత్మహత్యకు చేసుకుంటున్నామంటూ సెల్ఫీ వీడియో తీసుకున్నారు. వీడియోలో తమ ఆత్మహత్యకు ఏడుగురు కారణమని తెలిపారు. గతంలో రామాయంపేటలో పనిచేసి ప్రస్తుతం తుంగతుర్తిలో పనిచేస్తున్న సీఐ నాగార్జునగౌడ్ సహా మరో ఆరుగురు ఆత్మహత్యకు కారణమంటూ గంగం 2వ

## ఎఫ్‌సిఐ బియ్యం

- కుంభకోణంపై సిబిఐ విచారణ
- కేసీఆర్ అధికార ఉన్మాదిగా మారి దోచుకుంటున్నారు
- మండిపడ్డ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** ఎఫ్‌సీఐకి చెందిన బియ్యం మాయమయ్యాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. 3వ

## కోటి 42 లక్షల ఎకరాలలో వానా కాలం సాగు



- 70 నుండి 75 లక్షల ఎకరాలలో పత్తి
- 50 లక్షల ఎకరాలలో వరి
- 15 లక్షల ఎకరాలలో కంది
- 11.5 లక్షల ఎకరాలలో ఉద్యాన పంటలు
- గత ఏడాది పత్తి వేయకుండా రైతులు నష్టపోయారు
- ఈ ఏడాది రైతులను ఆ దిశగా ప్రోత్సహించాలి
- రాష్ట్రంలో 1332 పత్తి ఎక్కువ సాగు చేసే క్లస్టర్లు
- వెయ్యికి పైగా వరి సాగు చేసే క్లస్టర్లు
- 82 కంది సాగు చేసే క్లస్టర్లను గుర్తించాము
- క్లస్టర్ల వారీగా పంట ప్రణాళికలు సిద్ధం చేశాం
- ఆయా పంటలకు కావాల్సిన విత్తనాలను సిద్ధం చేయాలని ఆదేశాలు
- పచ్చి రొట్ట ఎరువులను ప్రోత్సహించి భూసారం పెంచే దిశగా రైతులను సన్నద్ధం చేయాలి
- మే నెలలో వీటిని రైతులకు పంపిణీ చేయాలి
- కల్తీలేని నాణ్యమైన విత్తనాల సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలి
- కల్తీని నిరోధించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలి
- రాష్ట్ర, జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటుచేయాలి
- పంటల ప్రణాళిక ప్రకారం ఎరువులను సిద్ధంగా ఉంచాలి
- మే నెలాఖరు నాటికి 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు
- రష్యా - ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అన్ని ఎరువులు ముందస్తుగా అందుబాటులో ఉండేలా చూడాలి
- దీనికి సంబంధించి మార్క్ ఫెడ్, వ్యవసాయ శాఖ తక్షణం చర్యలు చేపట్టాలి
- మే నెలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం పంటల ప్రణాళికపై క్లస్టర్ల వారీగా రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి
- పంటల ప్రణాళికపై జిల్లాల వారీగా ఏఈఓలకు శిక్షణ కల్పించాలి
- ఆయిల్ పామ్ సాగు కోసం వ్యవసాయ - ఉద్యాన అధికారులు సమన్వయంతో ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేయాలి .. దీని కోసం వ్యవసాయ - ఉద్యాన అధికారులతో ఉమ్మడి సమావేశం నిర్వహించాలి
- రైతువేదికలను అవగాహన కోసం కోసం విరివిగా ఉపయోగించుకోవాలి .. రైతుబంధు సమితులకు భాగస్వామ్యం కల్పించాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** తెలంగాణలో ఈ వానాకాలంలో కోటి 42 లక్షల ఎకరాలలో సాగుకు సన్నాహాలు చేస్తున్నట్టు వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది పత్తి వేయకుండా రైతులు నష్టపోయారు. ఈ ఏడాది రైతులను ఆ దిశగా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 70 నుండి 75 లక్షల ఎకరాలలో పత్తి, 50 లక్షల ఎకరాలలో వరి,15 లక్షల ఎకరాలలో కంది, 11.5 లక్షల ఎకరాలలో ఉద్యాన పంటలు పండించాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. వానాకాలం సాగు ప్రణాళికపై 2వ

## వచ్చే లోక్‌సభలో 370 నుంచి 400 స్థానాల లక్ష్యం

- సోనియాతో ప్రశాంత్ కిశోర్ భేటీ
- రానున్న ఎన్నికలపై సమాలోచనలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 370 నుంచి 400 స్థానాలను గెలవాలని లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగాలని కాంగ్రెస్‌కు ఎన్నికల ప్రచార వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సలహా ఇచ్చారు. కాంగ్రెస్ బలహీనంగా ఉన్నచోట్ల ఇతర పార్టీలతో వ్యూహాత్మకంగా పొత్తు పెట్టుకోవాలని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ, పార్టీ ఉన్నత స్థాయి నేతలు రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులతో శనివారం జరిగిన సమావేశంలో ఈ సలహా ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సోనియా గాంధీ నివాసంలో జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, అంబికా సోనీ, అజయ్ మాకెన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రశాంత్ కిశోర్ ఓ ప్రజంటేషన్‌ను సమర్పించినట్లు విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం కూడా ఉందని చెప్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 370 నుంచి 400 స్థానాలను సాధించాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రశాంత్ కిశోర్ చెప్పారు. కాంగ్రెస్ బలహీనంగా ఉన్నచోట్ల వ్యూహాత్మకంగా పొత్తులు కుదుర్చుకోవాలని తెలిపారు. 2వ

## కాంగ్రెస్‌లో హిందుత్వ ఎజెండా కోసం కసరత్తు

- కాంగ్రెస్ హిందుత్వకు అనుకూలమన్న భరోసా
- రాహుల్, ప్రియాంకలు హిందుత్వ అనుకూల ధోరణి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** త్వరలో జరిగే కొన్ని రాష్ట్రాల ఎన్నికలతో పాటు, 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని హిందుత్వ అనుకూల వాదిగా సిద్ధం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ వేస్తోంది. మోడీని ఢీకొనాలంటే అధిక శాంత ఉన్న హిందువుల ఓట్లు ఆకట్టుకోవాలి. అందుకే ఇటీవల హిందూ అనుకూల విషయాల్లో కొంత సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. ప్రియాంక కూడా యూపి ఎన్నికల్లో ఇలాగే చేసినా ఫలితం రాబట్టలేకపోయారు. రాహుల్ హిందుత్వవాది అనిపించుకోవాలని పక్కాగా ప్లాన్ వేసినట్లు కాంగ్రెస్ నేతల ద్వారా వెల్లడవుతోంది. ఇటీవల ఫలితాలను బేరీజు వేసుకున్నాక కొంత హిందుత్వ విషయంలో రాహుల్ కూడా ఆలోచన చేస్తున్నట్లుగా క్షేత్రస్థాయికి సమాచారం చేరవేస్తున్నారు. బిజెపిని ఢీకొని అధికారంలోకి రావాలంటే జాతరల్లో ఓట్లను పట్టాలని చూస్తున్నారు. 2వ

## కెసిఆర్ ఒంటెద్దు పోకడలు

### సంగ్రామయాత్రలో బండి సంజయ్ విమర్శలు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి రెండోవిడత ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టామని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. శనివారం ప్రజా 3వ

## ధాన్యం కొనుగోళ్లకు చురుకుగా ఏర్పాట్లు

- ప్రభుత్వ ప్రకటనతో ఊపిరిపీల్చుకున్న రైతులు
- ఏటా గోనెసంచుల కొరతతో అధికారుల తంటాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** రాష్ట్రప్రభుత్వం ఎట్టకేలకు ధాన్యం కొనుగోళ్లు చేస్తామంటూ ప్రకటించిన నేపథ్యంలో పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. సిఎం కెసిఆర్ ఆదేశాలతో పాటు, సిఎస్ సమీక్షించిన ఆదేశాల మేరకు అధికారులు రంగం సిద్ధం చేశారు. కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం 2వ

## తెలంగాణకు కేంద్రం మరో దోఖా

- సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ కేటాయింపులో వివక్ష
- తెలంగాణకు వివక్షపై కేంద్రమంత్రికి కెటిఆర్ లేఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా (ఎస్టీపీఐ) కేటాయింపులోనూ తెలంగాణపై కేంద్రం తీవ్ర వివక్ష చూపిందని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రం తాజాగా ప్రకటించిన సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కుల్లో ఒక్కటంటే ఒక్కటికూడా తెలంగాణకు కేటాయించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. యూపీ, ఎంపీ, గుజరాత్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, బీహార్, 2వ

## హనుమాన్ జన్మదిన సందర్భంగా వైభవంగా సీతారాముల కళ్యాణం



**దోమ, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** దోమ మండల పరిధిలోని మోత్కుల కుంట్ల తండాలోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జన్మదిన సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోగులయ్య గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో చెప్పట్టిన గిరిజన పోరు గర్జన



**దోమ, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో చెప్పట్టిన గిరిజన పోరు గర్జన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం మొత్కుల కుంట తండాలో రాష్ట్ర సెవాలాల్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు జే.శంకర్ నాయక్ వికారాబాద్ జిల్లా సేవలాల్ సేన అధ్యక్షుడు పరిశు రాం ఝాదవ్, దోమ మండల కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షుడు మాలి. విజయ్ కుమార్ రెడ్డి, వికారాబాద్ జిల్లా ధర్మ జాగరణ అధ్యక్షుడు కిషన్ స్వామి సంయుక్తంగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రమేశ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోగులయ్య గౌడ్, మోత్కుల కుంట హనుమాన్ దేవాలయ ధర్మకర్త అంజిలి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందజేసిన పినపాక ఎమ్మెల్యే రేగా



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటిడిఏ ఆఫీస్ నందు దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామపంచాయతీ, జిన్న గట్టు గ్రామంలో సోందే. నారాయణ, సోందే భద్రయ్య, లక్ష్మణ్, రామారావు ఇల్లులు విద్యుత్ విఘాతంతో దగ్ధం కావడంతో ఐటిడిఏ ఆఫీస్ నందు వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కొక్క బాధిత కుటుంబానికి 10వేల రూపాయల చొప్పున, నాలుగు కుటుంబాలకు మొత్త 40 వేల రూపాయల చెక్కులను బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం నాడు అందజేసి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబాలను ఆదుకుంటామని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మంజూరు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీ తెల్లం వెంకట్రావు , టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రేగా కాంతారావును మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి పవర్ ప్లాంట్ సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ అధికారి పి. రవీందర్ రావు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** శనివారం మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ను ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన భద్రాద్రి పవర్ ప్లాంట్ (BTPS) సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ అధికారి పి. రవీందర్ రావు గారు రేగా కాంతారావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ బస్సు స్టాప్ వద్ద చలివేంద్రం ప్రారంభించిన కన్నాయిగూడెం ఎస్సై



**ములుగు, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామం పంచాయితీ పరిధిలో గల బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. కన్నాయిగూడెం ఎస్సై సురేష్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావేరి పద్మ చిన్నికృష్ణ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున గ్రామ పంచాయతీ నుండి ప్రతి రోజు 10 కూలింగ్ క్యాన్లను సమకూర్చుతున్నట్లు చెప్పారు. ప్రతిరోజు ఒక జిపి సిబ్బందిని నీళ్ల వద్ద కాపలా పెట్టినట్టు చెప్పారు. అది బస్టాప్ కాబట్టి ప్రజలు ఎప్పుడు రద్దీగా ఉండే స్థలం కనుక ప్రయాణికులకు మెరుగైన మినిరల్ కూలింగ్ వాటర్ అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ పద్మ తెలిపారు ఉపాధి పనులకు వెళ్లి వచ్చే కూలీలకు ఎంతో ఉపయోగ పడుతుందిని కుండలు పెట్టటం మూలంగా నిరుపయోగంగా ఉంటుందని అందుకని కూలింగ్ క్యాన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు ప్రజల నుండి బారి స్పందన సంతోషం వ్యక్తం చేస్తున్నా ప్రజలు ప్రయాణికులు ఇలాంటివి పెట్టటం మూలంగా ప్రజల దాహం తీర్చినట్టయినది సర్పంచుకు ప్రయాణికులు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి జెపిఎస్ ప్రవీణ్ కుమార్ కరోబార్ సమ్మయ్య, జిపి సిబ్బంది ఉప సర్పంచ్ రమేష్, వార్డ్ సభ్యులు కలువచ్చెర్ల లక్ష్మీ, వెంకన్నటేశ్వర్లు, పోలయ్య, శ్యామ్, నాగరాజు, మావూరి వెంకన్న, జనగామ రవిందర్, జాడీ సూర్యం, అస్సెరిల్లి సమ్మయ్య, శైలేంద్ర, జనగామ మహేష్, దేవర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వపల్లి గ్రామ సర్పంచ్ ఉప ఎన్నిక అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొరగట్ల సృజన వెంకన్న



**ములుగు, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** తాడ్వాయి మండల కేంద్రంలో గల కాల్వపల్లి గ్రామ పంచాయతీ ఉప ఎన్నికల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొరగట్ల సృజన వెంకన్నని గ్రామస్తులు అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి నిలబెట్టారు కాల్వపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ సిద్దబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు సుమారుగా 400 మంది సమావేశమై చర్చించి చివరికి కొరగట్ల సృజన వెంకన్నని గెలిపించుకోవాలి అని గ్రామ దేవత మీది ప్రమాణం చేశారు ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ యాశాడాపు మల్లయ్య, సీనియర్ నాయకులు పుల్లయ్య పురుషోత్తం నరసింహులు దుబాసి సుధాకర్ మాజీ సర్పంచ్ లు యాలం శంకరయ్య కుడుముల సారయ్య యూత్ అధ్యక్షులు అంబాటి రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

### ఎంపీపీ మంద జ్యోతి పాండు



**కందుకూరు, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామంలో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందుకూరు మండల ఎంపీపీ మంద జ్యోతి పాండు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..పుట్టినప్పటి నుంచి శ్రీరామున్ని సీతను చూసినటువంటి వాళ్ళము కాదు కేవలం శ్రీ ఆంజనేయుని నమ్ముకొని ఇంతవరకు మనం ఉన్నావంటే కేవలం హనుమంతుని లీల అని గ్రహించ వచ్చు అని అన్నారు. హనుమంతుని ఎల్లప్పుడు కొలుస్తూ నికాసైన భక్తుడిగా ప్రతి ఒక్కరు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి పిలిచిన దెబ్బడగూడ గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగు శ్రావణి జంగారెడ్డి ఎంపిటీసీ హెల్మెట్ లక్ష్మీ దేవేందర్‌రెడ్డి మరియు వివిధ గ్రామాల యువకులు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో రన్ ఫర్ జీసస్ తరలివచ్చిన క్రైస్తవ సోదరులు



**వికారాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో క్రైస్తవ సోదరులు పెట్టిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ డిఎస్ రెవ, కోట్రీక జనార్ధన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి వద్ద ప్రారంభించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం తాండూరు పట్టణం నుంచి విలియం మూన్ పాఠశాల వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన ప్రార్ధన కూటములో మెథడిస్ట్ చర్చి డిఎస్ రెవ,కోట్రిక జనార్ధన్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు ప్రభువు వారు 2022 సంవత్సరాల క్రితం ఈ లోకానికి వచ్చిన ఏసు క్రీస్తు ప్రభువు వారు మానవాళి అంతటినీ తన రక్తంతో కడగాలని శిక్షను తనమీద వేసుకుని గుడ్ ఫ్రైడే రోజున శుభ శుక్రవారంన మూడు గంటల వరకు సిలువలో వ్రేలాడిన ఏసుక్రీస్తు ప్రభువువారు సిలువ పైన పలికిన మాటల ఆధారంగా మూడవ దినమున ఆదివారం తెల్లవారు జామున తిరిగి సమాధిలో నుంచి పునరుత్థానుడైన లోక రక్షకుడు 40 దినములు క్రైస్తవ సమాజానికి కనిపించి వారినందరినీ ప్రోత్సహించి ఈ యొక్క ప్రపంచ మానవాళికి తెలియజేయమని చేసిన వారు పశ్చాత్తాపడిన హృదయముతో ఆయన చెంతకు చేరి ప్రభువు రక్షకుడని ఒప్పుకొని చేసిన(పాపాని) తప్పు విడిచి పెట్టడం ద్వారా రక్షణ పరలోకం కోరుకుంటుందని , ప్రతి ఒక్కరికి క్షమాపణ దొరుకుతుందని తన శిష్యులు యొక్క సువార్తను ప్రపంచానికంతటికీ ప్రకటించమని తిరిగి తన తండ్రి అయిన దేవుని యొద్దకు చేరుకున్నాడు. ఈ ప్రార్థన కూటమిలో తాండూరు గ్రీన్ సిటీ ఏజ్ ఇమ్మాన్యుయేల్ చేర్చి లక్ష్మణ్ పాల్ అంతారం మెథడిస్ట్ చర్చి పాస్టర్ భాస్కర్ వివిధ చర్చిల పాస్టర్లు అశోక్ రాజ్, స్టీఫెన్, ప్రతాప్ సింగ్, దేవదాస్, భాస్కర్, ప్రణీత్, విజయ్ కుమార్, ఏసురత్నం, భాస్కర్, అశోక్ కుమార్, జాకోబ్ రాజ్, అనిల్ కుమార్, సంఘస్తులు హేమంత్ కుమార్' జిన్నా, రాజు, దేవదాసు, ఏసుదాసు, సుధాకర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రైస్తవ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.-

## యాదాద్రికి పోటెత్తిన భక్తులు

- హనుమత్ జయంతితో భారీగా తరలిరాక
- బాలాలయం తొలగింపు పనులు మొదలు



**యాదాద్రి, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం వారాంతపు రద్దీ కొనసాగింది. ఉదయం నుంచి సాయతంరంవరకు రద్దీపెరిగింది. కొత్తగా దేవాలయ నిర్మాణం తరవాత భక్తుల తాకిడి పెరుగుతోంది. దీనికితోడు హనుమత్జయంతికావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. కొండకింద కల్యాణకట్టలో మొక్కు తలనీలాలు సమర్పించిన భక్తజనులు, ఉచిత దర్శన టోకెన్లు పొంది కొండపైకి చేరుకొని ఇష్టదైవాలను దర్శించుకున్నారు. ప్రధానాలయంలో స్వయంభువులను దర్శించుకున్న భక్తులు ఆలయ ముఖమండపంలో సువర్ణ పుష్పార్చనలు, అష్టభుజి ప్రాకార మండపంలో వేదాశీర్వచనాల సేవలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు ప్రధానాలయంలో మొక్కు చెల్లించుకున్నారు. దర్శన క్యూకాంప్లెక్స్, ప్రసాదాల విక్రయశాల, కొండకింద కల్యాణకట్ట తదితర ప్రాంతాల్లో భక్తుల సంచారంతో సందడి వాతావరణం నెలకొంది. కాగా, వివిధ విభాగాల ద్వారా రూ.21,80,066 ఆలయ ఖజానాకు ఆదాయం సమకూరినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. మరోవైపు ఇంతకాలం పూజలు అందుకున్న బాలాలయాన్ని తొలగించే పనులను ఆలయ సిబ్బంది చేపట్టారు. స్వయంభూ నారసింహుడి ప్రధానాలయం అందుబాటులోకి రావడంతో బాలాలయాన్ని తొలగిస్తున్నారు. ఆలయ నిర్మాణ పనుల కారణంగా.. 2016లో కొండపై బాలాలయం ఏర్పాటు చేశారు. 2016 ఏప్రిల్ 21న గర్భగుడిలో ఉన్న స్వామివారి కవచమూర్తులను బాలాలయంలో ప్రతిష్ఠించారు. త్రిదండి చిన్నజీయర్ ఆధ్వర్యంలో ప్రాణప్రతిష్ఠ చేసి భక్తులకు దర్శనాలు కల్పించారు. 2016 నుంచి ఈ ఏడాది మార్చి వరకు దాదాపు ఆరేళ్ల పాటు బాలాలయంలోనే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు, అధ్యయనోత్సవాలు, పవిత్రోత్స వాలు, దర్శనాలు కొనసాగాయి. ఇప్పుడు ప్రధానాలయం అందుబాటులోకి రావడంతో బాలాలయాన్ని తొలగిస్తున్నారు.

## కెటిఆర్ పర్యటనకు ఏర్పాట్లు

**వరంగల్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమలు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 20వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్నందున జిల్లా నాయకులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. ఈసందర్భంగా ఏర్పాట్లను పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం సాయంత్రం పరిశీలించారు. ప్రభుత్వ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తదితరులతో కలిసి మంత్రి, కేటీఆర్ బహిరంగ సభ కోసం ఎల్బీ కళాశాల మైదానాన్ని పరిశీలించారు.

## తెలంగాణ అభివృద్ధితో పెరిగిన ఉపాధి,ఉద్యోగాలు

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు



**మహబూబాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాలతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో, ఐటీ పరిశ్రమలు పురపాలక పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కేటీఆర్ కృషి వల్లనే ఇది సాధ్యమయ్యిందని అన్నారు. దీంతో ఇప్పుడు ప్రపంచం భాగ్యనగరం పైనే ఉందని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఆయన పాల్గొని ఎంపికైన అభ్యర్థులకు మంత్రి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, తెలంగాణ ప్రపంచ ఐటీ హబ్ గా మారింది. హైదరాబాద్ విశ్వ నగరంగా ఎదుగుతోందని, ప్రపంచ మేటి పరిశ్రమలు ఇక్కడకు రావడం వల్ల మన రాష్ట్రం లో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరిగాయని అన్నారు. తాజాగా సీఎం కేసిఆర్ 85 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారని, నిరుద్యోగ యువతకు ఎన్నో అవకాశాలు రానున్నాయని మంత్రి అన్నారు.

## ఎఫ్‌సిఐ బియ్యం

(మొదటి పేజీ తరువాయి..) కేసీఆర్ అధికార ఉన్మాదిగా మారి దోచుకుంటున్నారని మండిపడ్డారు. బియ్యం మాయమైన ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మెడలు వంచి వరి ధాన్యం కొనిపిస్తున్న ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరి వేయక నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలి.. తక్కువధరకు ధాన్యం అమ్ముకున్న రైతులకు రూ.600 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిల్లర్లతో ప్రభుత్వం కుమ్మక్కై రూ.3 వేల కోట్ల కుంభకోణం చేసిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఎనిమిదేళ్లుగా సీఎంఆర్ బియ్యం స్కాం జరుగుతుందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే వానాకాలం పంట సమయంలో లక్ష క్వింటాళ్లు స్కాం జరిగిందంటూ ట్వీట్ చేశారు. ఇక రాష్ట్రంలో స్కాం ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చంటూ విమర్శించారు. కేసీఆర్ కి తెలియకుండానే ఈ స్కాం జరుగుతుందా అని రేవంత్ ప్రశ్నించారు. దీనిపై సీబీఐ విచారణకు విచారించకుండా ఆపుతుంది ఎవరంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడ అజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు.అక్రమ కేసులతో కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారన్నారు. నిజాంకు పట్టిన గతే కేసీఆర్‌కు పడుతుందని రేవంత్‌రెడ్డి అన్నారు.

## కెసిఆర్ ఒంటెద్దు పోకడలు



(మొదటి పేజీ తరువాయి..) సంగ్రామ యాత్ర జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఒంటెద్దు పోకడతో సీఎం కేసీఆర్ వ్యవహరిస్తున్నారు.. ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించకుండా వరి వేయొద్దంటే ఎలా? అని ప్రశ్నించారు.కేసీఆర్ సర్కార్ దగ్గర సరైన ప్రణాళిక లేదన్నారు. ధాన్యం ఇవ్వబోమని కేసీఆర్ కేంద్రంతో చెప్పారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎత్తేసింది ఆయనే.. మళ్లీ పెట్టింది ఆయనేనని చెప్పారు. నెంబర్ 1 చోర్ కేసీఆర్ అన్నారు.

## రాహుల్ పర్యటనకు చురుకుగా ఏర్పాట్లు

### రైతు సంఘర్షణ సభ పేరుతో రాహుల్ సభ: మధుయాష్కీ

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** తెలంగాణలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ పర్యటన ఖరారయ్యింది. రాహుల్ గాంధీ మే 4, 5 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. మే 4న వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. 5వ తేదీన బోయిన్‌పల్లిలో కార్యకర్తలతో సమావేశమవుతారు. దీంతో రాహుల్ పర్యటనను విజయవంతం చేసేందుకు టీపీసీసీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్ మదు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ 2 రోజుల టూర్ ఖరారు అయ్యిందని, రైతు సంఘర్షణ సభ పేరుతో రాహుల్ సభ నిర్వహించ నున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మే 6న వరంగల్ ఆర్ట్స్ కళాశాలలో సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రైతు రుణ మాఫీ, రైతులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సభ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. రైతులు నష్ట పోతుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం అని చెప్పి ఇప్పటికీ సాయం అందించలేదని ఆమె మండిపడ్డారు. రైతులు రాహుల్ గాంధీ సభకు రావాలని కోరుతున్నామన్నారు.

## రైతు ఆత్మహత్యలు కనిపించవా : షర్మిల



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** రైతుల ఆత్మహత్యలు కేసీఆర్‌కు కనబడట్లేదా..? అని వైఎస్సార్టీపీ చీఫ్ షర్మిల అన్నారు. శనివారం షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. ఇంట్లో ఒక్కరికేనా పెన్షన్.. ఇదెక్కడి న్యాయం? అని కేసీఆర్ ని ప్రశ్నించారు. రైతులు పంట నష్టపోతుంటే పరిహారం చేయడం లేదని, ఈ విషయాలు కేసీఆర్ బయటికి వస్తేనే కదా తెలిసేదన్నారు. 36 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు.ఎంతమందికి రుణమాఫీ చేశారో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిభగల యువత అవకాశాలు లేక కూలీలుగా మారుతున్నారని షర్మిల టీఆర్ఎస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

## చర్లపల్లి జైలుకు మోస్ట్ వాంటెడ్ చైన్‌స్నాచర్ ఉమేష్ ఖతిక్

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** మోస్ట్ వాంటెడ్ చైన్‌స్నాచర్ ఉమేష్ ఖతిక్ ని హైదరాబాద్ పోలీసులు చర్లపల్లి జైల్‌కు తరలించారు. నెల క్రితం ఖతిక్‌ను అహ్మదాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమేష్ ఖతిక్ హైదరాబాద్‌లో వరుసగా చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డాడు.హైదరాబాద్ పోలీసులు అతని కోసం ఎంతగానో గాలించారు. ఒకేరోజు 5 చోట్ల చైన్‌స్నాచింగ్, 12 తులాల బంగారంతో ఖతిక్ పరారయ్యాడు.బెంగళూరు, గుజరాత్, తెలంగాణలో ఖతిక్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్. ఖతిక్‌ను చర్లపల్లి జైల్‌కు పేట్‌బషీరాబాద్ పోలీసులు తరలించారు. ఉమేష్ ఖతిక్‌ను 10 రోజుల కస్టడీకి కోరుతూ పోలీసుల పిటిషన్ దాఖలు చేశారు.

## మంత్రి సబిత ఉదారత

### ఎండలో వెళుతున్న పిల్లలకు చేయూత

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మండుటెండలో కాళ్లకు చెప్పులు లేకుండా వెళ్తున్న విద్యార్థులను చూసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. శనివారం మామిడిపల్లి మీదుగా వెళ్తుండగా.. చిన్నారులను చూసిన ఆమె వెంటనే కాన్వాయ్ ఆపారు. వారిని దగ్గరకు పిలుచుకుని మంచినీళ్లు, చాక్లెటు ఇచ్చి ఆప్యాయంగా మాట్లాడారు. వారెవరికీ చెప్పులు లేవన్న విషయాన్ని గుర్తించిన మంత్రి సబిత.. స్థానిక టీఆర్ఎస్ నాయకుడు నిమ్మల నరేందర్ గౌడ్?కు ఫోన్ చేసి విద్యార్థులకు అవసరమైన వస్తువులు కొనివ్వాలని సూచించారు. దీంతో ఆయన వెంటనే వారికి షూస్, సాక్స్ అందించారు. వాటిని అందుకున్న చిన్నారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. తమకు షూస్, సాక్స్ అందజేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డికి విద్యార్థులు కృతజ్ఞతలు చెప్పారు.




# చలన చిత్రం



## సర్కారువారి పాట నుంచి మరో సాంగ్

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ సినిమా 'సర్కారు వారి పాట'. తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ ఎస్ థమన్. మాస్ అండ్ క్లాస్ ఆడియన్స్ సర్‌ప్రైజ్ అయ్యేలా దర్శకుడు పరశురామ్ పెట్ల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిసున్న ఈ సినిమా ఒక్క పాట మినహా చిత్రీకరణ పూర్తైంది. మే 12న రిలీజ్‌కు రెడీ అవుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించబోతున్నారు. నేపథ్యంలో థర్డ్ సింగిల్‌ను రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే వచ్చిన 'కళావ తి', 'పెన్నీ' సాంగ్స్ అన్నీ వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు మాంచి మాస్ బీట్ ఉన్న థర్డ్ సింగిల్‌ను విడుదల చేయబోతున్నట్టు సోషల్ మీడియా ద్వారా చిత్ర సంగీత దర్శకుడు థమన్ తెలిపారు. కాగా, ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, 14 రీల్స్ ప్లస్, జీఎంబీ ఎంటర్‌టైన్మెంట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. బ్యాంకింగ్ రంగంలో జరుగుతున్న భారీ కుంభకోణం నేపథ్యంగా 'సర్కారు వారి పాట' రాబోతోంది.

## ప్రభాస్‌కు ట్రాఫిక్ పోలీసుల ఫైన్



టాలీవుడ్ రెబల్‌స్టార్ ప్రభాస్‌కు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు షాక్ ఇచ్చారు. కారుపై జరిమానా విధించారు. కారు నెంబర్ ప్లేట్ నిబంధనలకు వ్యతిరేకంగా ఉండటం, ఎంపీ స్టిక్కర్ ఉండడంతో పోలీసులు రూ.1450 ఫైన్ వేశారు. ఈ మధ్యన నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, తాగి వాహనాలు నడపడం, కార్లకు బ్లాక్ ఫిల్మ్ ఉపయోగించడం తద్వారా జరిగే ప్రమాదాల దృష్ట్యా ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు కఠినతరం చేశారు. రూల్స్ అతిక్రమిస్తే సామాన్యులైనా, సెలబ్రిటీలైనా రోడ్డు మీద ఆపి మరీ జరిమానా విధిస్తున్నారు. కార్లపై స్టిక్కర్లు, నంబర్ ప్లేట్ సరిగా లేకపోవడం, బ్లాక్ ఫిల్మ్ ఉన్నా పోలీసులు ఉపేక్షించడం లేదు. దీనికి సంబంధించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసినా వాహనదారుల తీరు మారడం లేదు. అందుకే పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే చిత్ర పరిశ్రమ నుంచి అల్లు అర్జున్, ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్, మంచు మనోజ్, నాగశౌర్య, త్రివిక్రమ్ వంటి సెలబ్రిటీల కార్లను తనిఖీ చేస్సి ÷న్ వేశారు. ఇప్పుడు ప్రభాస్ కారు పోలీసులకు చిక్కింది. నంబర్ ప్లేట్ సరిగా లేకపోవడంతో ఆయన కారుకు రూ.1450 జరిమానా విధించారు.

## సూర్య 41వ చిత్రం త్వరలో ప్రారంభం



తన సినీ కెరీర్‌ను మలుపుతిప్పిన 'నందా', 'పితామహన్' చిత్రాల దర్శకుడు బాలాతో కలిసి హీరో సూర్య ఇప్పుడు మరో చిత్రంలో నటిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారుచేయని ఈ చిత్రం షూటింగ్ గత కొన్ని రోజులుగా కన్యాకుమారి ప్రాంతంలో జరుగుతుంది. ఇందులో సూర్య మత్స్యకారుడిగా కనిపించనున్నారు. ఇది సూర్య కెరీర్‌లో 41వ చిత్రం. ఈ సినిమా షూటింగ్ కోసం జాలర్లు నివసించే గుడిసెలు తరహాలోనే భారీ ఖర్చుతో పక్కా గుడిసెలను నిర్మించి సినిమా షూటింగ్ చేస్తున్నారు. అయితే, షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ గుడిసెల సెట్‌ను కూల్చివేయకుండా ఇల్లు లేని పేద మత్స్యకారులకు ఉచితంగా ఇవ్వాలని హీరో సూర్య నిర్ణయించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంతో అభిమానులు, ఆ ప్రాంత ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.




## అట్టహాసంగా ఐపిఎల్ ముగింపు వేడుకలు

### కరోనా ప్రభావం లేకపోవడంతో బిసిసిఐ యోచన?



**ముంబై, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్-22 ముగింపు వేడుకలు నిర్వహించాలని బీసీసీఐ యోచిస్తోంది. కరోనా తగ్గుముఖం పట్టడం,అంతగా ప్రభావం లేకపోవడంతో అట్టహాసంగా వీటిని నిర్వహించే యోచనలో ఉన్నారు. 2019 నుంచి ఆరంభ, ముగింపు వేడుకలు లేకుండా ఐపీఎల్ జరుగుతోంది. ఈ సీజన్ కూడా ఆరంభ వేడుకలు లేకుండానే లేకుండా ప్రారంభమైంది. ప్రస్తుతం దేశంలో కరోనా నియంత్రణలోనే ఉండడంతో ఈసారి ముగింపు వేడుకలు నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ముగింపు వేడుకలు నిర్వహించాలన్న యోచన అయితే ఉందని, బీసీసీఐ పెద్దలు ఈ విషయంలో తుది నిర్ణయానికి రావాల్సి ఉందని బీసీసీఐ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ముగింపు వేడుకలకు సంబంధించి బీసీసీఐ ప్రతిపాదనలు కూడా కోరింది.ఐపీఎల్ ముగింపు వేడుకలను టెండర్ పక్రియ ద్వారా నిర్వహించేందుకు ప్రఖ్యాత సంస్థల నుంచి బిడ్‌లను ఆహ్వానించినట్టు బీసీసీఐ తెలిపింది. ప్రతిపాదన కోసం అభ్యర్థన పత్రం (ఆర్ఎఫ్‌పీ) రూ. లక్షకు అందుబాటులో ఉందని, ఏప్రిల్ 25వ తేదీ వరకు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపింది. మే 29న జరగనున్న ఐపీఎల్ ౧÷నైల్‌ను అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. 2019లో తొలిసారి ఆరంభ వేడుకలు లేకుండానే ఐపీఎల్ ప్రారంభమైంది. పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సీఆర్పీఎఫ్ జవాన్ల కుటుంబాలకు నిధులను విరాళంగా ఇవ్వాలని బీసీసీఐ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్ (సీఏ) నిర్ణయించడంతో ఐపీఎల్ చరిత్రలోనే తొలిసారి ఆ సీజన్ ప్రారంభ వేడుకలు నిర్వహించలేదు. కరోనా కారణంగా 2020, 2021 సీజన్లు ప్రేక్షకులు లేకుండానే నిర్వహించడంతో వేడుకలు సాధ్యం కాలేదు.

## ఉత్కంఠ పోరులో లక్నో జెయింట్స్ విజయం

### మళ్లీ ముంబైని వెంటాడిన పరాజయం



**ముంబై, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** ఐపీఎల్‌లో ముంబై పరాజయాల బాటను వీడడం లేదు. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఇక్కడి బ్రాబౌర్న్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో మరోమారు ఓటమి పాలైంది. ఫలితంగా ఆడిన ఆరు మ్యాచుల్లోనూ ఓడిన తొలి జట్టుగా రికార్డులకెక్కింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో లక్నో 18 పరుగుల తేడాతో విజయం సాధించింది. చివరి ఓవర్‌లో ముంబై విజయానికి 26 పరుగులు అవసరం కాగా, క్రీజులో పొలార్డ్ ఉండడంతో సాధ్యమేనని భావించారు. అయితే, చమీర వేసిన చివరి ఓవర్ తొలి బంతికి ఉనద్కత్ (14) రనౌటయ్యాడు. అతడి స్థానంలో క్రీజులోకి వచ్చిన మురుగన్ అశ్విన్ తొలి బంతినే సిక్స్‌గా మలిచి ముంబై శిబిరంలో ఆశలు పెంచాడు. అయితే, ఆ తర్వాతి బంతికే రనౌట్ అయ్యాడు. దీంతో ముంబై ఆశలు అడుగంటాయి. పొలార్డ్ ఎదుర్కొన్న నాలుగో బంతికి పరుగులేమీ రాలేదు. ఐదో బంతిని సిక్సర్‌గా మలిచే యత్నంలో డీప్‌లో స్టోయినిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మిల్స్ ఎదుర్కొన్న చివరి బంతికి పరుగులేమీ రాలేదు. దీంతో ముంబై ఇన్నింగ్స్ 181/9 వద్ద ముగిసింది. ఫలితంగా లక్నో 18 పరుగుల తేడాతో గెలిచి నాలుగో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. కీలక మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ (6) దారుణంగా విఫలమయ్యాడు. డెవాల్డ్ బ్రెవిస్ 31, సూర్యకుమార్ యాదవ్ 37, తిలక్ వర్మ 26, కీరన్ పొలార్డ్ 25 పరుగులు చేశారు. లక్నో బౌలర్లలో అవేశ్ ఖాన్‌కు మూడు వికెట్లు దక్కాయి. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. కెప్టెన్ కేఎల్ రాహుల్ అజేయ సెంచరీ (103)తో అదరగొట్టగా డికాక్ 24, మనీష్ పాండే 38 పరుగులు చేశారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com